ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)

# రాయలసీమ దళిత కథలు – స్త్రీ జీవితం

పి. వెంకటేష్,
పరిశోధక విద్యార్థి,తెలుగు శాఖ,యోగి వేమన విశ్వవిద్యాలయం,
కడప.
mail : badragdp@gmail .com

Article Received: 03/06/2026
Article Accepted: 10/07/2026
Published Online: 12/07/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.309

**పరిచయం:** ఆధునిక సాహిత్యం కవిత్వం, కథ, నవల, నాటకం, విమర్శ లాంటి ప్రక్రియలతో ముందుకు సాగుతుంది. ఇందులో కథ,కథానిక రచనలో పాశ్చాత్య ప్రభావం బలంగా నాటుకుంది. సాహిత్యంలో ఈ కథానిక ప్రాచీన యుగంలోకి వెళితే జాన పద కథల రూపంలో ఉండేవి. ఇవి ఎక్కువ భాగం మౌఖిక భాష లోనే ఉండేవి. 1910 వర్తమాన సమాజంలోని మానవస్థితి గతుల ఆధారంగా కథానిక వెలువడింది. ప్రధానంగా స్త్రీ విద్య, బాల్య వివాహాలు,నిరక్షరాస్యత, అభ్యుదయం,విప్లవ దృక్పథం లాంటి అంశాలు కూడా కథను ప్రభావితం చేశాయి. ఆ తర్వాత స్త్రీ వాదం, దళితవాదాలు కథను మరింతగా పరిపుష్టం చేశాయి. తెలుగు సాహిత్యంలో కథ కథానిక వర్తమానంలో బలమైన సాహిత్య ప్రక్రియ గా ముందుకు సాగుతుంది. గత వందేళ్ళ కాలంలో తెలుగు కథానిక నిరంతరం వర్తమాన సామాజిక జీవనాన్ని ప్రతిబింబిస్తూ ముందుకు సాగింది. బాల్య వివాహాల నిర్మూలన, నిరక్షరాస్యత, కన్యాశుల్కం, వితంతు పునర్వివాహాలు,స్త్రీ విద్య ,సాంఘిక దురాచారాల నిర్మూలన వంటి అంశాల పరంగా సాగిన వస్తువులుగా కథానిక ముందుకు కొనసాగింది.

**వ్యాస సంగ్రహం:** అస్పృశ్యత,అస్పృశ్యులు మనకు దాదాపు క్రీస్తుపూర్వం 200 శతాబ్దం నుండి సాగిన సాంఘిక దురాచారం. దళితులు తమకున్న దారిద్రం ,అస్పృశ్యతల కారణంగా తరాలుగా గుడికి, బడికి, నాగరికతకు దూరమై గ్రామంలో తలదాల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.సమాజంలో బానిసలుగా బ్రతకడం అనుమానాలు మానసిక హింసను పొందడం వీరికి

సామాజిక భద్రత లేకపోవడం దళిత మహిళలు సవర్ణుల చేత లైంగిక హింసకు గురికావడం లాంటివి సాగాయి.ఈ నేపథ్యంలో దళిత చైతన్యం ఒక ప్రధాన స్రవంతిగా గత వెయ్యి సంవత్సరాల పాటు సాగిన ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లసాగింది.

తరతరాలుగా యుగ యుగాలుగా అగ్రవర్ణాల చేత అణచివేయబడ్డ వర్గాలు దళితులు. మీరు సమానత్వానికి సంపదకు మర్యాదకు మన్ననకు వేల ఏళ్ల నుంచి దూరమై మన సమాజంలో కనివిని ఎరగని కటిక దారిద్రాన్ని అనుభవిస్తూ పడరాన్ని పాట్లు పడుతూ అగ్రవర్ణాల దౌర్జన్యాలకు దోపిడీలకు నిత్యం బలవుతూ వాళ్లనే ఉడిగం చేస్తూ ఊరు బయట తలదాచుకొని బతికే స్థితికి మెత్తబడ్డారు. మానవులంతా సమానమే అందరికీ ఉండే అవయవాలు ఒక్కటే అందరిలో ఉండే రక్తపు రంగు ఒకటే మనసులంతా ఒకటే అయినా మనిషికి మనిషికి మధ్య చెప్పరాని అంతరాలు సృష్టించబడ్డాయి.ఆంగ్లేయుల రాక వల్ల ఎంతో మంది సంఘసంస్కర్తల ప్రభావం వల్ల దళితుల జీవితంలో చైతన్యం వచ్చింది అనుగుణంగా తెలుగు సాహిత్యంలో దళితాభ్యుదయం చోటుచేసుకుందని చెప్పవచ్చు.

ఇలాంటి దళిత జీవితం నుంచి దళిత కథ పుట్టింది. దళితులలో అంతర్గతంగా, బహిర్గతంగా దాగిన సామాజిక సమస్యలను విశ్లేషిస్తూ ముందుకు సాగింది. దళితులు తమ చైతన్యం కోసం చేయాల్సిన పనులు సాధించాల్సిన విద్యార్హతలు పొందాల్సిన ఆర్థిక చైతన్యం చేపట్టాల్సిన రాజకీయ చైతన్యం లాంటి అంశాలను వివరించారు. ప్రధానంగా దళిత మహిళలు పొందాల్సిన చైతన్యం సాధించాల్సిన దళిత మహిళ సాధికారికత లాంటి అంశాలను దళిత మహిళల కథల ద్వారా పరిశీలించడం జరిగింది.

**కీలక పదాలు :** రాయలసీమ,కథలు,కులాంతరవివాహాలు,లైంగికవివక్ష,అత్యాచారాలు, కటికపేదరికం,కులకలహాలు.

**కులాంతర వివాహాలు:**

అస్పృశ్యత మూలంగా యుగాలుగా దళిత మహిళలకు కులాంతర వివాహాలు ఆగాయి. చివరికి దళితుల్లో ఉన్న కులాలు కూడా ఒక కులంతో మరొక కులానికి అంటరానిది అయ్యింది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)

కానీ భారతదేశంలో సంఘసంస్కరణ యుగం ప్రారంభమైన తర్వాత దళితుల్లో క్రైస్తవ మతం ప్రచారం అయిన తర్వాత ఇలాంటి కులాంతర వివాహాలకు మార్గం ఏర్పడింది. దళిత కథల్లో ఈ కులాంతర వివాహం గురించి ఒక దానిని చూద్దాం.

కులాంతర వివాహాన్ని గురించిన కథ "సబ్బు" రచయిత పులికంటి కృష్ణారెడ్డి. వరాలు మాదిగ రాముడి కూతురు. రమణ ఆ గ్రామ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి కొడుకు. పట్టణంలో డిగ్రీ చదువుతున్నాడు. వీరిది ధనవంతమైన కుటుంబం వేసవి సెలవుల కోసం రమణ తమ ఇంటికి వచ్చారు. ఆ ఊరందరికి ఊరు ముందర బావి ఉంది దానిని సవర్ణులు, దళితులు ఇద్దరు వాడుకుంటారు. ఆ బాయికి మోటరు వేసినప్పుడు కాలువల గుండా నీరు పారుతుండగా సవర్ణులు కాలువ పైభాగాన నీటిని లోడుకుంటే క్రింది భాగాన దళితులు లోడుకుంటారు. ఒకరోజు వరాలు ఆ బావి వద్దకు బట్టలు ఉతుక్కోవడానికి వెళుతుంది ఆ తర్వాత ఆమె అక్కడే నగ్నంగా స్నానం చేస్తుండగా రమణ చూస్తాడు. యవ్వనంలో ఉన్న వరాలు అతని దండించాలనే భావనున్న దండించలేక పోతుంది రమణ వరాలను ఒక చూపులోనే ఇష్టపడతాడు. **"ఎవరి అందాల రాశి ఇంతటి ముగ్ధమోహన సౌందర్యం ఈ పల్లెటూర్లో ఎలా ఊడిపడింది? ఎలా అడగాలి ?!అయ్యో ఇప్పటికే తాను ఏమనుకుంటున్నదో?"**(పులికంటి దళిత కథలు-పుట:45) అని రమణ అనుకుంటాడు. మరుసటి రోజు కూడా వరాలు వచ్చే సమయానికి రమణ బావి వద్దకు చేరుతాడు. ఆమె అందాలను చూస్తాడు ఒకరోజు ఊరు వాడ యువకులు కబడ్డీ ఆడి స్నానానికి ఆ బావి దగ్గరకు వస్తారు। ఊరు యువకులు కాలువ పై భాగంలో స్నానం చేయగా, మాదిగ యువకులు క్రింది భాగంలో స్నానం చేస్తారు. ఊరి యువకులు రమణ సబ్బు తీసుకొని స్నానం చేయగా వాడ యువకులు ఆ కాలువ నుండి వచ్చే మురుగుని తీసుకొని స్నానం చేస్తారు. దీనిని వరాలు సహించలేక పోతుంది. ఆ యువకులు వెళ్లిన తర్వాత రమణ వరాలు దగ్గరకు వెళ్లి ఆమెను పెళ్లాడతానంటాడు. దళిత యువకులు వాడ యువకులు ఇద్దరు మనుషులేనని కానీ రమణ సబ్బును సవర్ణుల యువకులకు లాక్కునే హక్కు ఉంది కానీ, వాడ యువకులకు అడుక్కునే హక్కు ఉంది. ఈ పద్ధతి పోయి అందరూ సమానంగా జీవించిన రోజే తమ వివాహం సాధ్యమవుతుందని అంటుంది వరాలు. కుల సమానతలను కోరిన కథ గ్రామాల్లో సవర్ణులకున్న

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)

స్వేచ్ఛ,స్వాతంత్రాలు దళితులకు ఉండవని పైగా సవర్ణులనుండి ఎలాంటి వస్తువులైన దళితులు లాక్కునేస్థాయిలో లేరని అలాంటి సమానత సమాజంలో రావాలనేది ఈ కథ సారాంశం.

ఈ కథలో సవర్ణుడైన రమణ దళిత యువతి వరాలును ప్రేమ వివాహం చేసుకోపోభోతే వరాలు నిరాకరించడం ఈ కథలో మనకు కనిపిస్తుంది దీనిని పులికంటి కృష్ణారెడ్డి గారు చాలా చక్కగా తెలియజేశారు.

**లైంగిక వివక్ష:**

భారతీయ సమాజంలో పితృస్వామిక వ్యవస్థ ఉంది. ఈ పితృ స్వామిక వ్యవస్థలో భాగంగా సమాజంలో కుటుంబంలో పురుషుడి కన్నా స్త్రీ తక్కువగా చూడబడుతుంది. అలాగే సమాజంలో పురుషుడి నుండి నిత్యం అనుమానం, లైంగిక వివక్షలకు గురి అవుతుంది. పైగా దళిత స్త్రీలు ఇటు సవర్ణుల పురుషులతోనూ, అటు స్వకులంలోని పురుషులతోనూ తీవ్ర అవమానాలకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో దళిత స్త్రీలు ఇలా ఆంతరంగిక  వివక్షల పట్ల, అసమానత పట్ల అవగాహన పొందుతున్నారు. ఈ దళిత కథలో మహిళల వివక్ష కథను పరిశీలిద్దాం.

మాదిగ బోడెక్కను బసవరాలిగా చేసిన కథ నడిమింటి బోడెక్క బసవరాలయ్యేదా రచయిత నాగప్పగారి సుందర్రాజు.బోడెక్క మాదిగ కంగారప్ప బిడ్డ. పదేళ్ల ప్రాయంలో ఉంది. పదేళ్ల వయసులో బోడెక్కను బసవిని చేయాలని గ్రామ పెద్దలు నిర్ణయిస్తారు.కందారప్ప తన కూతురుకు ఇంకా పదేళ్లు కూడా రాలేదని గ్రామపంచాయతీలోచెబుతాడు. అయినా పెద్దిరెడ్డి నిరాకరిస్తాడు. అతనికి ఖర్చుకిందా రెండు వేల  రూపాయలు ఇచ్చి మొలకల పున్నమి తర్వాత ఆరెద్దుల కార్తెపోయిన మూడు రోజులకు ఈ కార్యం జరపడానికి నిశ్చయిస్తారు. ఆ రోజున బోడెక్కను ఊరు బయటకు ఒక పాడుబడిన భావి దగ్గరకు తీసుకెళ్లి బసవిణులందరూ కలిసి ఈమెకు తెల్ల వస్త్రాలు ధరింప చేసి వేప మండలు  కట్టి బసవిని చేసి ఊరేగింపుగా ఇంటికి తీసుకెళ్తారు. బోడెక్క ఏడుస్తుండగా **"ఊరుకోమ్మే ఊరుకుండు అమ్మ కార్యముప్పుడు యెధూకూడదు వులిగెమ్మవ్వకి క్వాప్మొస్తే  జివితాంతం ఇట్లే యేడుసుకుంటూ బతకమని సాప్మ పెడతాదంతట"**(మాదిగోడుకథా సంపుటి –పుట30)  అని ఒక ముసలి బసివిని అంటుంది. ఆ తర్వాత గ్రామంలో ప్రజలు దేవరపోతును నరుకుతారు. ఆ దున్నపోతు మాంసాన్ని

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)

మాల,మాదిగలందరూ పంచుకుంటారు.ఆ రాత్రికి బోడెక్కను ఈ కార్యక్రమాన్ని ముహూర్తం కట్టిన కర్ణముస్వామి, కుంకుమ కట్టిన గురువయ్య పూజారప్పలు ఒకరి తర్వాత ఒకరు అనుభవిస్తారు.

రాయలసీమలో ఆదోని ప్రాంతంలో సాగిన బసీనుల వ్యవస్థను వివరించిన కథ. మాదిగలు తమ ఆచారం ప్రకారం తమ ఇళ్ళలో సంప్రదాయంగా వస్తున్న ఆచారం ప్రకారం తమ కుమార్తెలను వదలడం ఈ తంతుకు గ్రామస్తులందరూ చందాలు వేయడం జరిగేది. ఈ ప్రయత్నంలో దళిత యువతులు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని నాగరికత పెరుగుతున్న ఈ సమాజంలో ఇలాంటి ఆచారాలను వ్యతిరేకించాలనే సదుద్దేశ్యం దాగిన కథ.

**అత్యాచారాలు:**

అస్పృశ్యత కారణంగా దళిత మహిళలను అనుభవించే ప్రధాన సమస్య. దళిత మహిళలు స్వకులంతో పాటు అగ్రవర్ణాలకు చెందిన పురుషుల చేతుల్లో కూడా అత్యాచారాలకు, హత్యలకు గురవుతున్నారు. దళిత మహిళలు తమ పేదరికం కారణంగా సవర్ణుల ఇళ్లలోనూ, పొలాల్లోనూ పనిచేయడం భూస్వాముల కామానికి బలి కావడం,అగ్రవర్ణాల దౌర్జన్యాలకు గురికావడం దళిత మహిళలు అందంగా ఉండడం దళిత మహిళ పాలిట శాపాలుగా మారాయి. దళిత మహిళల జీవితాలను చిత్రించిన కథల్లోని అత్యాచారాలను పరిశీలిద్దాం

మద్దికేర మార్తమ్మను ముగ్గురు సవర్ణుల అత్యాచారం చేసిన కథ మద్దికేర మార్తమ్మ ఎంతమందికి తెలుసప్ప రచయిత నాగప్ప గారి సుందర్రాజు. మద్దికేరలో మాదిగ యర్రన్న కుటుంబం ఉండేది. ఆయనకు ఇద్దరు కొడుకులు,ఒక కూతురు. వైశ్యుల వడ్లమిషన్లో యర్రన్న పని చేస్తూ ఉండేవాడు. అలా పని చేస్తూ ఉండగా ఒకసారి ప్రమాదవశాత్తు కాలు విరిగిపోతుంది. అయినా ఆ వడ్ల మిషన్ యజమానులు ఆర్థిక సహాయం కూడా చేయరు.వడ్లమిషన్లోనే యర్రన్న నమ్మకంగా పనిచేస్తూ ఉండేవాడు. ఎర్రన్న కొడుకులు వివాహాలు చేసుకుని పక్కూర్లో వేరే కాపురం పెట్టారు. యర్రన్న భార్య పుట్టిల్లు చేరుకుంది. యర్రన్న తన కూతురు మార్తమ్మతో కలిసి తన ఇంట్లో నివసిస్తూ ఉండేవాడు. ఇటీవల వచ్చిన వర్షానికి ఆ ఇల్లు కూలిపోతుంది. దాంతో తమ నివాసంను వడ్లమిషన్లోకి మార్చాడు యర్రన్న.మార్తమ్మ చూడడానికి చాలా అందమైన పిల్ల దాంతో వడ్ల మిషన్లో వచ్చే మగవాళ్ళంతా మార్తమ్మ చూస్తూ ఉండేవారు.ఆమెను ఏ విధంగానైనా

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)

అనుభవించాలని శతవిధాలుగా ప్రయత్నం చేస్తూనే ఉంటారు. అందులో శివారెడ్డి, బోయ రామదాసు, ముస్లిం ఖాజాలు స్నేహితులు వీరు ముగ్గురు కలిసి వ్యాపారం చేస్తూ ఉండేవారు. ఈ ముగ్గురు మార్తమ్మను అనుభవించాలని ప్రయత్నం చేస్తారు. డబ్బులు ఇస్తామని చీరలు కొనిపెడతామని ఆశ చూపుతారు కానీ మార్తమ్మ వీటిలో ఏ దానికి లొంగలేదు. ఒకరోజు యర్రన్నను వడ్ల మిషన్ వ్యాపారి పిలుస్తున్నాడని పంపించి ఆ ముగ్గురు ఒకరి తర్వాత ఒకరు మార్తమ్మను వడ్ల మిషన్ నుండి వచ్చే వరిపట్టులో పడేసి అత్యాచారం చేసి చంపుతారు. అది జరిగిన తర్వాత శివారెడ్డి వడ్ల మిషన్ యజమాని దగ్గరికి వెళ్లి **"సెట్టి.. సెట్టి యర్రన్న బిడ్డ మీ జిన్నాలో ఉరివేసుకొని సచ్చిపోయేదా ఏమయ్యేదో ఏమికథో"** (మాదిగోడు కథా సంపుటి పుట-63)అని చెబుతాడు. రాందాసు,ఖాజాలు కూడా ఒక్కొక్కరు ఒక వీధికి పోయి మార్తమ్మ చనిపోయిందని ఊర్లో వాళ్లకు చెబుతారు. ఆ తర్వాత ఈ ముగ్గురు అత్యాచారం చేసి చంపారని తెలిసి గ్రామంలో పెద్ద ఉద్యమాలు జరుగుతాయి కానీ ఎలాంటి కేసులు నిలబడలేదు.

దళిత ఉద్యమాలు బలంగా సాగుతున్న కాలంలోనే దళిత మహిళల మీద అత్యాచారాలు హత్యలు జరిగాయి. గ్రామాల్లో దళిత మహిళల పట్ల ఉన్న వివక్ష కనిపిస్తుంది. దళిత మహిళలను చులకనగా చూడటం అత్యాచారాలు,హత్యలు చేయడం ఇలాంటి వాటిని దళితులు, దళిత సంఘాలు ధైర్యంగా ఎదుర్కోవాలని అగ్రవర్ణ ఆధిపత్య సమాజంలో దళితులకు న్యాయం జరగడం లేదని దళితుల పోరాటమే శరణ్యం అనే భావన ఈ కథలో మనకు కనిపిస్తుంది.

**కుల కలహాలు:**

సమాజంలో దళితులు విద్య, ఉద్యోగం తో పాటు ఇతర రంగాలలో స్థిరపడుతున్న నేపథ్యంలో సవర్ణుల ఈర్ష్య,ద్వేషాలకు గురవుతున్నారు. ఈ స్థితిలో దళితులు సవర్ణుల పలు అంశాల పరంగా పరస్పరం ఘర్షణకు దిగే అవకాశాలు సందర్భాలు కలుగుతున్నాయి. దళితులు తమ ఉనికి కోసం పోరాట స్వభావాన్ని పెంచుకోవడం తమ జీవనానికి అడ్డుపడుతున్న సవర్ణులను ధైర్యం గా ఎదిరించడం లాంటివి సాగుతున్నాయి. ఇలాంటి వాటిలో దళిత మహిళల జీవితాన్ని చిత్రించిన కథల్లోఒక కథను పరిశీలిద్దాం.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)

అంగన్వాడీ ఆయా ఉద్యోగం కోసం గొడవ పడిన దళిత, సవర్ణుల స్త్రీల కథ ప్రశాంతం రచయిత బండి నారాయణస్వామి.మాదిగ వెంకటేశులు,దుర్గమ్మ భార్యాభర్తలు. దుర్గమ్మ ఐదవ తరగతి దాకా చదువుకుంది. వెంకటేశులు భూస్వాముల ఇళ్లల్లో జీతం చేయకుండా తమకున్న పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. దుర్గమ్మ సిడిపిఓకు వేయి రూపాయలు లంచం ఇచ్చి తమ గ్రామంలో అంగన్వాడీ ఆయా ఉద్యోగంలో చేరింది. రోజు ఈమె తమ ఇంట్లో పనులు చూసుకొని అంగన్వాడి సెంటర్ కు వెళ్లి గదిని శుభ్రం చేసి పన్నెండు గంటలకు పిల్లలకు పోషకాహారం పెట్టి తర్వాత గ్రామంలో గర్భిణీ స్త్రీలకు పిండి పెట్టడం వంటివి చేసేది. ఒకరోజు అంగన్వాడీ సెంటర్లో దుర్గమ్మ పిల్లలకు పెట్టడానికి ఉప్మా చేస్తుండగా కురబ కృష్ణయ్య వచ్చి దుర్గమ్మ లాంటి మాదిగ స్త్రీ చేసిన ఉప్మాను తమ కులం పిల్లలు తినరని గొడవకు దిగుతాడు. తర్వాత ఆమె చేసిన ఉప్మాను దిబ్బలో పడేస్తాడు. ఈ సమస్యను సర్పంచ్ రంగయ్య నాయుడుకు చెబుతాడు. సర్పంచి వెంకటేశులను,కురబ కృష్ణయ్య పిలిపించి పంచాయతీ పెడతాడు. నెల నెలా వచ్చిన జీతాన్ని దుర్గమ్మ, కురబ కృష్ణయ్య భార్య సగం సగం పంచుకోవాలని పంచాయతీ తీర్పు వెలుబడుతుంది. దుర్గమ్మ ఈ ఉద్యోగం వల్ల తనకు లేని తంట తెచ్చిపెడుతుందని భావించి **"ఇంట్లో పడుండాల్సిన ఆడలంజలు రచ్చకెక్కి మొగోళ్లతో వాదానికి దిగుతుంటే; ఇంక ఈ ఇంట్లో మగోడ్ని నేనెందుకంట?"**(దళిత స్త్రీ సమస్య కథలు : పుట-132) అంటూ అని చావబాదుతాడు. ఆ తర్వాత ప్రతిరోజు దుర్గమ్మ వంట చేయడానికి కట్టెలు, నీళ్లు తెచ్చిపెడితే కురబ కృష్ణయ్య భార్య అంగన్వాడి సెంటర్లో ఉప్మా చేసేది. ఇలా నెల గడిచిన తర్వాత అంగన్వాడీ టీచర్ ఆయా జీతాన్ని దుర్గమ్మకు ఇస్తుంది. ఆ జీతం కోసం దుర్గమ్మ కురబ కృష్ణయ్య కుటుంబాలు గొడవకు దిగుతారు. అంతదాకా ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఘర్షణ వాతావరణం అలుము కుంటుంది. ఆధునిక కాలంలో కూడా గ్రామీణ సమాజంలో అస్పృశ్యత ఎలాంటి స్థాయిలో ఉందని, గ్రామాల్లో చిన్న చిన్న ఉద్యోగాలు కూడా దళితులు చేయలేని పరిస్థితి ఉందని ఇలాంటి అస్పృశ్యత అంతం కావాలనే సారాంశం ఈ కథలో ఉంది.

ఈ కథలో దుర్గమ్మ అంగన్వాడి ఆయాగా ఉద్యోగం చేస్తే అది భరించని కురబకృష్ణయ్య ఆమె చేసిన ఉప్మాను కుల అహంకారంతో దిబ్బలో పడేస్తాడు. తిరిగి తమ భార్యను ఉద్యోగంలో చేరుస్తాడు కులాల మధ్య ఘర్షణ వాతావరణం ఉండరాదనే భావనను సూచించినది ప్రశాంతం కథ.

**ముగింపు :** రాయలసీమ దళిత కథలను పరిశీలించినప్పుడు ఈ కథలు కేవలం సాహిత్య కృతులుగా మాత్రమే కాకుండా సామాజిక వాస్తవాల ప్రతిబింబాలుగా నిలుస్తాయని స్పష్టమవుతుంది. ఈ కథలలో మహిళా పాత్రలు ద్వంద శోషణకు గురవుతూ ఒక వైపు కుల వివక్ష, మరోవైపు లింగ అసమానతలను ఎదుర్కొంటూ తమ ఆత్మ గౌరవం స్వాభిమానాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తాయి . రచయితలు మహిళల జీవన సంగ్రామాలను ఆర్థిక కష్టాలను కుటుంబ బాధ్యతలను మరియు సామాజిక అణచివేతలను విభిన్న కోణాల్లో ఆవిష్కరించారు. కొన్ని కథల్లో బాధితురాలుగా మరికొన్నింటిలో పోరాట యోదురాలుగా ఇంకొన్నిటిలో మార్పు సంకేతంగా మహిళని చిత్రించారు ఈ జీవనం రాయలసీమ దళిత మహిళ జీవనాధాలను మరింత స్పష్టంగా లోతుగా ప్రతిబింబిస్తుంది

రాయలసీమ దళిత కథల్లో మహిళలలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలపై అవగాహన కలిగించే శక్తివంతమైన సాహిత్య ప్రక్రియగా నిలుస్తుంది.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగు సాహిత్య చరిత్ర - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న.
2. కథా శిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య .
3. పులికంటి దళిత కథలు - పులికంటి కృష్ణారెడ్డి.
4. దళిత కథలు – డా.ఆర్.చంద్రశేఖర్ రెడ్డి/డా.కె. లక్ష్మీనారాయణ.
5. దళిత స్త్రీ సమస్యల కథలు– ఆచార్య కొలకలూరి ఇనాక్ /డా.కె.లక్ష్మీనారాయణ.
6.మాదిగోడు కథా సంపుటి - నాగప్ప గారి సుందర రాజు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug&Sept-2026)